


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
గురువారం జూలై 18 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం - గ్రీష్మ ఋతువుఆషాఢ మాసం - శుక్ల పక్షం
తిథి: ద్వాదశిసా6.13 వరకు వారం:గురువారం(బృహస్పతి వాసరే)నక్షత్రం: జేష్ట రా2.09 వరకు
యోగం: బ్రహ్మ0 తె.4.25 వరకుకరణం:బవ.ఉ6.04 వరకువర్జ్యం:ఉ.7.07 -8.46 వరకు
దుర్ముహూర్తము:ఉ09 -56- 10.48
అమృతకాలం:మ5.33 - 6.42
రాహుకాలం:మ01.30 - 3.00
యమగండ/కేతుకాలం:ఉ6.00 - 7.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 271 వైఎస్ఆర్/కడప గురువారం 18 జూలై 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 271 YSR/KADAPA Thursday, 18 July 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## మీ పని పూర్తయిన వెంటనే సిస్టమ్స్ లాగౌట్ చేస్తారా..:

### ప్రశ్నించిన మోదీ

దిల్లీ: జులై 17. (తరణం బ్యూరో)డిజిటల్ ప్రపంచంలో జీవిస్తోన్న మనం నిత్యం హ్యాకింగ్, సైబర్ మోసాలు, వైరస్ దాడుల గురించి వింటున్నాం. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ అధికారులకు ఓ సూచన చేశారు.పని పూర్తయిన వెంటనే సిస్టమ్స్ లాగౌట్ చేయాలని చెప్పినట్లు ఓ జాతీయ మీడియా కథనం వెల్లడించింది.''రోజూ పని పూర్తయిన వెంటనే మీ సిస్టమ్స్ లాగౌట్ చేస్తారా..? నేను చేస్తాను. సైబర్ భద్రత విషయంలో ఇది చాలా ముఖ్యం'' అని మోదీ హెచ్చరించారు. రోజు చివర్లో అన్ని సిస్టమ్స్ లాగౌట్ అయ్యాయా..?లేదా..? చూసుకొనే పనిని ప్రతీ ఆఫీస్‌లో ఒక వ్యక్తికి అప్పగించాలంటూ సూచించారు. ఇంటికి వెళ్లేప్పుడు తన సిస్టమ్‌ను తానే లాగౌట్ చేసుకుంటానని చెప్పారు. వాటిని ఓపెన్ చేసి ఉంచటం వల్ల సైబర్ దాడుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని అధికారులతో అన్నారు.ఇటీవల సీనియర్ బ్యూరోక్రాట్లతో జరిగిన సమావేశంలో ప్రధాని ఈ హెచ్చరికలు చేశారు. ఈ మార్చిలో ప్రధాని మోదీతో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ 'చాయ్ పే చర్చ'లో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా తాను గేట్స్‌తో సైబర్ భద్రత గురించి చర్చించినట్లు చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ వ్యవస్థలు సైబర్ దాడులకు గురైన నేపథ్యంలో సైబర్ భద్రత కేంద్ర ప్రభుత్వానికి కీలకాంశంగా మారింది. ఇక ఈ సమావేశం అనంతరం కేబినెట్ సెక్రటరీ ఆ దిశగా బ్యూరోక్రాట్లకు రాతపూర్వక ఆదేశాలు ఇచ్చారు. 'చాయ్ పే చర్చ'లో మోదీ, గేట్స్ డిజిటల్ టెక్నాలజీ గురించి చర్చించుకున్న సంగతి తెలిసిందే. ఈసందర్భంగా మోదీ మాట్లాడుతూ..''సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి నేను ఇష్టపడతా. కొత్త విషయాలను తెలుసుకోవడానికి చాలా ఉత్సుకతతో ఉంటా. మా అధ్యక్షతన జరిగిన జీ20 సదస్సులో ఏఐ టెక్నాలజీని వినియోగించుకున్నాం. ఏఐ



శక్తిమంతమైనదే. కానీ.. దాన్ని మ్యాజిక్ టూల్‌గా ఉపయోగిస్తే అది తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. సరైన శిక్షణ లేకుండా దీన్ని ఉపయోగిస్తే దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్‌ఫేక్‌తో నా గొంతును కూడా అనుకరించారు'' అని వెల్లడించిన సంగతి తెలిసిందే.

## మంత్రి లోకేశ్ చొరవతో స్వస్థలానికి చేరుకున్న కువైట్ శివ




అమరావతి: జులై 17 (తరణం బ్యూరో) ఏపీ మంత్రి నారా లోకేశ్ చొరవతో కువైట్ నుంచి శివ స్వస్థలానికి చేరుకున్నారు. కువైట్‌లో తన కష్టాలపై తెలుగు కార్మికుడు శివ కన్నీళ్లు పెట్టుకుంటూ 'ఎక్స్'లో వీడియో పెట్టిన విషయం తెలిసిందే.తనకు సాయం చేయకపోతే చావే శరణ్యమని శివ వేడుకున్నారు. ఈ వీడియో చూసిన మంత్రి లోకేశ్ వెంటనే స్పందించారు. తెదేపా ఎన్ఆర్ఐ బృందానికి అతడిని ఏపీకి తీసుకొచ్చే బాధ్యత అప్పగించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో బాధితుడిని ఏపీకి తీసుకొచ్చే వరకు మంత్రి స్వయంగా పర్యవేక్షించారు. బుధవారం శివ అతడి స్వస్థలం మదనపల్లికి చేరుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శివను చూసి అతని కుటుంబసభ్యులు తీవ్ర భావోద్వేగానికి గురైన వీడియోను మంత్రి లోకేశ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## సీఎం/ డిప్యూటీ సీఎం... యూపీ ప్రభుత్వంలో లుకలుకలు

లఖ్‌నవూ: జులై 17 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం ఉత్తరప్రదేశ్ లోని భాజపా యూనిట్‌లో లుకలుకలు బయటపడుతున్నాయి. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య కు మధ్య భేదాభిప్రాయాలు ఉన్నాయంటూ కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే.ఈక్రమంలోనే భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాతో కేశవ్‌ప్రసాద్ దిల్లీలో ఒంటరిగా భేటీ అయ్యారు. వీరి భేటీ ఈ ఊహాగానాలకు మరింత ఊతమిస్తోంది.అంచనాలకు భిన్నంగా ఇటీవల లోక్‌సభ ఫలితాలు వెలువడ్డాయి. దీంతోపాటు రాష్ట్రంలో త్వరలో ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈనేపథ్యంలో నడ్డాతో కేశవ్ ఒంటరిగా దిల్లీలో సమావేశం కావడం చర్చకు దారి తీసింది. గంటపాటు జరిగిన ఈ భేటీలో 10 అసెంబ్లీ స్థానాల్లో జరగనున్న ఉప ఎన్నికలపై నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో సీఎం పదవిలో మార్పు గురించి ఎలాంటి చర్చ జరగలేదని సమాచారం.యోగి మంత్రివర్గంలో మార్పులు..అయితే.. ఉప ఎన్నికల అనంతరం యోగి ఆదిత్యనాథ్ మంత్రివర్గంలో మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా కొన్ని స్థానాల్లో పరాజయం పాలైంది. దీనికి యోగి పనితీరు కూడా ఒక కారణమని పార్టీ నేతలు విమర్శించారు. భాజపా అతి విశ్వాసమే ఓట్లు కోల్పోయేలా చేసిందని యోగి ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి.మీ పని పూర్తయిన వెంటనే సిస్టమ్స్ లాగౌట్ చేస్తారా..?: ప్రశ్నించిన మోదీ నడ్డా సూచన..యూపీ భాజపా చీఫ్ భూపేంద్ర చౌదరి కూడా నడ్డాతో విడిగా సమావేశమైనట్లు సమాచారం. పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలను



తొలగించేందుకు కృషి చేయాలని నడ్డా సూచించినట్లు వర్గాలు పేర్కొన్నాయి. యూపీ భాజపా యూనిట్‌లోని అంతర్గత విభేదాలు బయటకురావడంతో ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ విమర్శలు గుప్పించారు. ''కాషాయ పార్టీ అంతర్గత విభేదాల ఊబిలో చిక్కుకుపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల గురించి ఆలోచించడం మానేసింది'' అని విమర్శించారు.

## 4 నెలల్లో నైనీ బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలి:

### భట్టి విక్రమార్క



హైదరాబాద్: జులై 17 (తరణం బ్యూరో)సింగరేణి సంస్థకు ఒడిశాలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్‌కు సంబంధించి మిగిలిన పనులు వేగంగా పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు.నాలుగు నెలల్లో గని నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం సచివాలయంలో ఇంధన శాఖ కార్యదర్శి రొనాల్డ్ రోస్, సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరామ్, ఇతర అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. నైనీ బొగ్గు బ్లాక్‌పై చర్చించారు. సింగరేణి తొలిసారిగా తెలంగాణ వెలుపల చేపడుతున్న ప్రాజెక్టు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ, కంపెనీ ప్రతిష్ఠను పెంచేలా మైనింగ్ చేపట్టాలన్నారు. స్థానికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని కోరారు. ఒడిశా రాష్ట్ర అటవీ శాఖతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పనులు వేగంగా పూర్తయ్యేలా చొరవ చూపాలని సింగరేణి సంస్థను ఆదేశించారు. ''నైనీ బ్లాక్ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి. వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి. హైటెన్షన్ విద్యుత్తు లైన్‌ను వెంటనే నిర్మించే విధంగా ఒడిశా విద్యుత్ శాఖతో సంప్రదిస్తూ ముందుకు సాగాలి. పునరావాస, నష్టపరిహారం అంశాలపై చర్చించే ఆర్‌పీడీఏసీ మీటింగ్‌ను అతి త్వరగా పూర్తి చేసుకోవాలి. 2015లో సింగరేణికి నైనీ బొగ్గు బ్లాక్‌ను కేటాయించినప్పటికీ గత ప్రభుత్వ నిరాసక్తత వల్ల ఇప్పటికీ ఉత్పత్తి ప్రారంభం కాలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వానికి సింగరేణిపై ఉన్న ప్రత్యేక చొరవ కారణంగా నేను స్వయంగా ఒడిశా వెళ్లి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో అన్ని సమస్యల పరిష్కారానికి చర్చించాను'' అని భట్టి విక్రమార్క తెలిపారు. సమావేశంలో సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ.. సమావేశంలో సూచించిన ప్రకారం ప్రతి పనికి నిర్దేశిత కాలపరిమితిని విధించుకొని పూర్తి చేస్తామన్నారు. ఈ ఏడాది అక్టోబర్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వివరించారు.

## 'ఇన్సూరెన్స్' వలే సీబీఐ అరెస్టు చేసింది:

### కేజ్రీవాల్

దిల్లీ: జులై 17. (తరణం బ్యూరో)మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతో పాటు బెయిల్ కోరుతూ దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై దిల్లీ హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది.ఈసందర్భంగా కేజ్రీవాల్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ దర్యాప్తు సంస్థపై కీలక ఆరోపణలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోను కేజ్రీవాల్‌ను జైల్లో ఉంచాలనే ఉద్దేశంతోనే సీబీఐ ఆయనను అరెస్టు చేసిందని అన్నారు.''మద్యం విధానానికింబంధించిన ఈడీ కేసులో మూడుసార్లు కేజ్రీవాల్‌కు అనుకూలంగా కోర్టు ఉత్తర్వులిచ్చింది. ఒకసారి సుప్రీంకోర్టులో మధ్యంతర బెయిల్ లభించింది. ఆ తర్వాత ట్రయల్ కోర్టు సాధారణ బెయిల్ ఇవ్వగా.. దానిపై స్టే విధించేలా చేశారు. ఇక, సుప్రీంకోర్టులో మళ్లీ బెయిల్ లభించింది. అయినా సీబీఐ కేసులో ఇంకా జైల్లోనే ఉన్నారు. 2022 ఆగస్టులోనే మద్యం విధానంపై ఆరోపణలు వచ్చాయి. కానీ, సీఎంను అరెస్టు చేసి విచారించాలని సీబీఐకి ఈ జూన్‌లోనే ఆలోచన వచ్చింది. ఈడీ కేసులో బెయిల్ వచ్చిన తర్వాత ఉన్నట్టుండి సీబీఐ అరెస్టు చేసింది. ఈ కేసులో ఆయనను అరెస్టు చేయాలన్న ఉద్దేశం గానీ, అదుపులోకి తీసుకోవాల్సిన కారణాలు గానీ సీబీఐ వద్ద లేవు. కానీ ఈడీ కేసులో ఎక్కడ బయటకు వస్తారేమోనని సీబీఐ భయపడింది. అందుకే ముందుజాగ్రత్త చర్యగా ఇలా 'ఇన్సూరెన్స్' అరెస్టు చేసింది'' అని సింఘ్వీ తన వాదనలు వినిపించారు. జైల్లో కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణిస్తోందని సింఘ్వీ ధర్మాసనానికి తెలిపారు. ప్రస్తుతం దీనిపై న్యాయస్థానంలో వాదనలు కొనసాగుతున్నాయి.మద్యం విధానానికి (సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి



తెలిసిందే. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరుచేయగా.. జైలు నుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగియడంతో జూన్ 2న తిరిగి లొంగిపోయారు. కాగా.. ఈ కేసులో జూన్ 20న రౌస్ అవెన్యూ కోర్టు దిల్లీ సీఎంకు సాధారణ బెయిల్ మంజూరు చేసింది.కానీ, దీనిపై ఈడీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో మరుసటిరోజే దిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. అనంతరం జూన్ 25న బెయిల్‌పై స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. ఆ తర్వాత ఇదే వ్యవహారానికి సంబంధించిన సీబీఐ కేసులోనూ కేజ్రీవాల్ అరెస్టయ్యారు. జూన్ 27 నుంచి సీబీఐ జ్యుడీషియల్ కస్టడీలోనే ఉన్నారు.

# నెల్లూరోళ్ల పెద్ద పండుగ రొట్టెల పండుగ

### మొదటి రోజే పోటెత్తిన భక్త జనం..

### స్వర్ణాల చెరువులో కోర్కెలు తీర్చే రొట్టెలు భక్తులు






నెల్లూరు జూలై 17(తరణం బ్యూరో )నెల్లూరులోని బారాషహీద్ దర్గా వద్ద ఐదు రోజుల పాటు జరిగే రొట్టెల పండుగ బుధవారం నుండి మొదలైంది.. ఈ రొట్టెల పండుగకు రాష్ట్రంనుండి కాకుండా ఇతర రాష్ట్రాలనుండి కూడా భక్తులు విరివిగా తరలివస్తున్నారు.. స్వర్ణాల చెరువులో కోర్కెలు తీర్చే రొట్టెలు భక్తులు అందుకుంటున్నారు..సర్వమత సమ్మేళనంగా పాల్గొని తాము కోరిన కోర్కెలు తీర్చుకునేందుకు రొట్టెల రూపంలో ఒకరికొకరు రొట్టెలు ఇచ్చి పుచ్చుకుని.. ఎంతో నమ్మకంతో గత నాలుగు వందల సంవత్సరాలుగా నెల్లూరులోని బారాషాహిద్ దర్గా వద్ద ఐదు రోజుల పాటు జరుపుకునే రొట్టెల పండుగ బుధవారం నుండి ప్రారంభమైంది. ఈ రొట్టెల పండుగకు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలనుండి కూడా భక్తులు తరలివస్తున్నారు.దేశ విదేశాలనుండి కూడా భక్తులు వస్తారని అధికారుల అంచనా.మొత్తం మీద ఈ పండుగకు పది నుండి 15 లక్షల వరకు భక్తులు వస్తారని అంచనా ప్రకారం ఏర్పాట్లు కూడా పూర్తి చేశారు.ఈ రొట్టెల పండుగకు రెండు వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.దర్గా వద్దకు బుదవారం ఉదయం నుండి భక్తులు పోటెత్తారు. స్వర్ణాల చెరువులో రొట్టెలకు పోటీ పడ్డారు.భక్తుల తాకిడితో దర్గా ప్రాంగణం కళకళలాడుతోంది. సందల్ మాల్ ను ఘనంగా నిర్వహించారు.

# కూటమి కార్యకర్తల సంక్షేమానికి కృషి చేయాలి



లక్కిరెడ్డిపల్లి జూలై 17 తరణం విలేఖరిఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడానికి కృషిచేసిన తెలుగుదేశం, జనసేన ,బిజెపి కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచి వారి సంక్షేమానికి కృషి చేయాలని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండల జనసేన అధ్యక్షుడు నిమ్మనపల్లి పవన్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా మీడియా ఇన్చార్జ్ కె వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్, తెదేపా నాయకులు సైనాతం శివయ్య పాల్గొన్నారు

# పెంచలకోనలో ఏకాదశి వేడుకలు

### యోగ నిద్రలో స్వామి వారు



నెల్లూరు జూలై 17(తరణం బ్యూరో )రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో బుధవారం తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. తొలి ఏకాదశి నాడు శ్రీమన్నారాయణుడు యోగ నిద్రకు ఉపక్రమించాడని అందుకు శ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఆంత్రాలయంలో స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పాలసముద్రంలో యోగ నిద్రలో ఉన్నట్లుగా శ్రీవారి ఉత్సవ విగ్ర హాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..

# నాశిరకం నారు, అమ్ము తున్న నర్సరీ యాజ మానులపై చట్టపరంగా చర్యలు చేపట్టాలి.

### నేడు జిల్లా కలెక్టర్ ఆఫీసు వద్ద నిరసన.

### పి.జమలయ్య పిలుపు.




మదనపల్లి జులై 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అనుమతులేని నర్సరీలను రద్దు చేయడం తో పాటు నాసిరకం నారు అమ్ము తున్న నర్సరీ యజమానులుపై కఠిన చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నష్ట పోయిన కౌలు రైతుల తో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.జమలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే 20వేల నుంచి 30 వేల ఎకరాల్లో బొప్పాయి సాగు చేస్తున్నారని వీరంతా చిన్న,సన్నకారు కౌలు రైతులు ఉన్నారన్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగ చేసుకుని నర్సరీ యజమానులు నాసిరకం నారుని అంటగట్టి కోట్ల రూపాయలు అర్జిస్తున్నారని, రైతుల మాత్రం పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ లో విచ్చలవిడిగా నాసిరకం విత్తనాలు అమ్ముతున్న కంపెనీలపైన, నాశిరకం నారు పెంచుతున్న నర్సరీ యజమానలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. జిల్లాలో దాదాపు 5 వేల నుంచి పదివేల ఎకరాల వరకు బొప్పాయి సాగు చేస్తున్నారు, కొన్ని గ్రామాల్లో బొప్పాయి సాగు జీవనాధారమన్నారు. గత ఎనిమిది నెలల క్రితం కలికిరిలో ఎల్లారెడ్డి నర్సరీ, రాజన్న నర్సరీ, మదనపల్లిలో శేఖర్ రెడ్డి నర్సరీల నుంచి బొప్పాయి నారును మొక్క ఒకటి 12 రూపాయలు చొప్పున కొనుగోలు చేసి పొలాల్లో నాటిన పూత, పిందెలు ఉన్న కాయ సైజు పెరగ కుండా, కాయలు నిలబడ కుండా రాలిపోవడం జరుగుతొందని దీనికి కారణం నాశిరకం నారన్నారు. ఎకరానికి రెండు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టారని, కనీసం ఎకరానికి రెండు మూడు టన్నులు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. బొప్పాయి సాగు చేసే రైతుల్లో 99 శాతం కౌలు రైతులు వున్నారని ఎవరికీ కౌలు గుర్తింపు కార్డులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయలేదన్నారు. 2024 - 2025 సంవత్సరాని కైనా బొప్పాయి పంటకు బీమా పథకం వర్తింపజేసి చేయాలని కోరారు. ప్రభుత్వం నర్సరీలు ఏర్పాటు చేసి , ఉద్యానవన పంటలకు అవసరమైన నారుని రాష్ట్ర ప్రభుత్వమే సప్లై చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పిఎల్ నరసింహులు, బొప్పాయి రైతుల సంఘం నాయకులు కె. రామకృష్ణ, కె గంగిరెడ్డి, బి అనిల్ కుమార్, య.గంగరాజు, బి.రామమూర్తి, డి గురునాద, బి.నారాయణ, కె. రాఘవేంద్ర యాదవ్ లు పాల్గొన్నారు

# చికిత్స పొందుతున్న విద్యార్థులందరికీ ఆరోగ్యం కుదుటపడింది..

### డాక్టర్ షరీనా




నెల్లూరు జూలై 17(తరణం బ్యూరో )నాయుడుపేట ప్రాంతంలోని గురుకుల పాఠశాల విద్యార్థులు నిల్వ ఉన్న ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో కొందరు విద్యార్థులు గూడూరు ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందారు.ప్రజాప్రతినిధులు,ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు..స్దానిక వైద్యులు, సిబ్బంది విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించారు.దీంతో అందరూ ఆరోగ్యంగా ఉన్నారు.నాయుడుపేట ప్రాంతంలో ఏర్పాటై ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు...నిల్వ ఉన్న ఆహారం తీసుకోవడంతో తీవ్ర అస్వస్థతకు గురైన విషయం విదితమే.. ఈ నేపథ్యంలో గూడూరులోని ప్రాంతీయ ఆసుపత్రికి 40మందికి పైగా విద్యార్థులను తరలించారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఇతర అధికారులు ప్రాంతీయ ఆసుపత్రికి చేరుకుని వారిని పరామర్శించి విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. దీంతో గత మూడు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను.. ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ షరీనా పర్యవేక్షణలో వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించారు. ఆసుపత్రిలో చేరిన సమయంలో కొందరి విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉంది. వారిపట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వైద్య సేవలు అందించారు. దీంతో విద్యార్థులందరి ఆరోగ్యం కుదుట పడింది. ఆసుపత్రి వైద్యులు విద్యార్థులకు పండ్లు వంటివి అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ షరీనా మాట్లాడుతూ.. ప్రాంతీయ ఆసుపత్రిలో చేరిన 41 మంది విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నారని, వారిని డిశ్చార్జి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు..ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిందని పేర్కొన్నారు.

# టొమోటో రైతులు సమక్షంలో ఘనంగా నాగయ్య పుట్టినరోజు వేడుకలు.

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు, అభిమానులు.




మదనపల్లి జులై 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు ముసలి కుంట నాగయ్య జన్మదిన వేడుకలు టొమోటో రైతుల సమక్షంలో ఘనంగా జరుపు కొన్నారు. బుధవారం ఎం ఆర్ ఎం మండీ లో రైతులు, రైతు కూలీలతో కలసి, ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆశీస్సుల తో, కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. అలాగే పలువురు అభిమానులు, రైతులు దుశ్యాలువ, పూల మాల లతో సన్మానించారు. అదే విధంగా రైతులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ముసలి కుంట నాగయ్య మాట్లాడుతూ తన పుట్టిన రోజు వేడుకను దేశానికి వెన్నెముకైన రైతన్న లతో కలసి, వారి ఆశీస్సులు నడుమ నిరాడంభరంగా జరువు కోవడం ఎంతో సంతోషం గా ఉందన్నారు. పార్టీలో తనపై అభిమానం తో తనకు పుట్టిన రోజు శుభా కాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే భవిష్యత్తు లోను అందరు తనపై అభిమానాన్ని చూపించాలన్నారు. తాను నమ్మిన పార్టీ అభివృద్ధి కోసం, బిసి ల హక్కులు, అభ్యున్నతి కోసం నిస్వార్థం గా పని చేస్తామన్నారు. రైతులకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో టొమోటో రైతులు, అభిమానులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

# ధ్వజారోహణంతో ప్రారంభమైన తాళ్లపాక బ్రహ్మోత్సవాలు



రాజంపేట.జులై.17 (తరణం ప్రతినిధి)అన్నమాచార్యుల ఆరాధ్యదేవాలైన శ్రీ చెన్నకేశవ సిద్దేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం అన్నమయ్య జన్మస్థలి తాలూకా గ్రామంలో ధ్వజారోహణ కార్యక్రమంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం 6:30 గంటలకు సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రజారోహణ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు భక్తవస్థలం ఆధ్వర్యంలో వేద పండితులు ఘనంగా నిర్వహించారు. అనంతరం 9 గంటలకు చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు నరేష్ స్వామి ఆధ్వర్యంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ సూపరేటెండెంట్ హైనుమంతయ్య, తలపాక ఆలయాల ఇన్స్పెక్టర్ బాలాజీ, గ్రామ సర్పంచ్ గౌరీ శంకర్, గ్రామ పెద్దలు అదృష్ట, కొత్తపల్లి రమణయ్య న్యాయవాది సురేష్ రాజు సుబ్బరాజు వేద పండితులు నరేష్ మనోజ్ పవన్ కుమార్ వేద పారాయణం కృష్ణ ,విజయ్, కుశ గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

18.07_Thur-Tharanam 1-8.qxd 7/17/2024 7:20 PM Page 3



# చరిత్ర కలిగిన బీటి కళాశాల సిబ్బంది సమస్యను అరగంట లో పరిష్కారం చేసిన ఘనత నారా లోకేష్ కే దక్కింది.

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా.

### చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం.

మదనపల్లి జులై 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :శత సంవత్సరాల చరిత్ర కలిగిన బీటి కళాశాల లో గత మూడేళ్లగా సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యను అరగంట లో పరిష్కారం చేసిన ఘనత నారా లోకేష్ కే దక్కిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. బుధవారం స్థానిక బెంగుళూరు బస్టాండ్ లో టిడిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి జాతీయ గీతం అందించిన కళాశాల అని గుర్తు చేశారు. గతం లో డిగ్రీ చదవాలంటే కేవలం హైదరాబాద్, కాకినాడ, బెంగుళూరు ల్లో మాత్రమే అవకాశం ఉండేదన్నారు. బీటి కళాశాల ఆస్తులను కాజేయడానికి గత ప్రభుత్వం కళాశాల ను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుందని చెప్పి, సిబ్బంది సమస్య ను అపరిష్కృతంగా వదిలేశారని దీంతో వారికి జీతాలు అందక చాలా ఇబ్బందులు పడ్డారని వివరించారు. ఈ పరిస్థితుల్లో ఇటీవల కళాశాల సిబ్బంది మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్లో నేరుగా కలిసి సమస్యను విన్నవించడం జరిగిందని దీంతో వెంటనే స్పందించిన మంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీకి చెప్పి అరగంటలో సమస్యను పరిష్కారం చేయడం అయన పరిణీతికి, బాధ్యతకు నిదర్శనమని కొనియాడారు. గతంలో తాను ఎమ్మెల్యే గా వున్నప్పుడు రవీంద్ర నాద్ ఠాగూర్ శత జయంతి ఉత్సవాలకు అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా ఆహ్వానించి కళాశాల ఆస్తుల పరిరక్షణ కోసం 2.5 కోట్ల తో ప్రహరీ గోడలు నిర్మించడం జరిగిందన్నారు. అలాగే కళాశాల అభివృద్ధికి 6.5 కోట్లు మంజూరు చేశారన్నారు. ఈ కళాశాలను అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు లక్షలాదిమంది విద్యార్థులు భవిష్యత్తుకు ఉపయోగ పడేలా యూనివర్సిటీ స్థాయికి అభివృద్ధి చేయటం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల్లోపే బీటీ కళాశాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు కళాశాలను ఆస్తులను సిబ్బందిని అందరిని ప్రభుత్వం గుర్తించి జీవో విడుదల చేయడమైనదన్నారు. మిగిలిన 6 మంది సిబ్బంది విషయంలో నూ న్యాయం జరిగే విధంగా అండగా ఉంటామన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాటకొండ గుర్రప్ప



నాయుడు మాట్లాడుతూ బీటీ కళాశాలలో గత మూడు సంవత్సరాలుగా జీతాలు రాక ఇబ్బంది పడ్డ సిబ్బంది ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ ను కలుసుకోగానే ఎమ్మెల్యేకి విషయం చెప్పి వివరాలు తెలుసుకొని వెంటనే వారికి జీతాలు అందే విధంగా ప్రభుత్వంలో చేర్చుకుంటూ జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ విద్యాసాగర్ మాట్లాడుతూ ఎంతోమంది ప్రముఖులు, మాజీ ముఖ్యమంత్రులు బీటి కళాశాలలో చదువుకొని ఉన్నత స్థాయి కి ఏదిగారన్నారు. బీటీ కళాశాల సిబ్బందికి టిడిపి ప్రభుత్వం ఏర్పడగానే న్యాయం జరిగిందని దీనిపై వారు ముఖ్యమంత్రి, మంత్రి, ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేయటం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు నాదెళ్ల శివ, నాగూర్ వలి, నవీన్ చౌదరి, యర్ర బల్లి వెంకట రమణ రెడ్డి, ఇంతియాజ్, డాన్స్ రెడ్డెన్న, జీవి నాయుడు, సంఘం బ్రదర్స్, అన్వర్ బాషా, వేమయ్య తో పాటు బీటి కళాశాల సిబ్బంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లి పర్యటన కు వచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్గరి కి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్.



మదనపల్లి జులై 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా మదనపల్లి పర్యటన కు వచ్చిన కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్గరి కి ఘన స్వాగతం పలికారు. బుధవారం మదనపల్లె పట్టణం చిప్పిలి గ్రౌండ్ నందు ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్దకు మధ్యాహ్నం 2.45 గంటలకు మంత్రి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ తదితరులు కేంద్రమంత్రి కి పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం చిప్పిలి హెలిప్యాడ్ నుండి మదనపల్లె లోని సత్సంగ్ ఫౌండేషన్ కు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి బయల్దేరి వెళ్లారు.

# మంత్రికి మండిపల్లి అపూర్వ స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు.

మదనపల్లె జులై 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీ పర్యటన నేపథ్యంలో బుధవారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి మదనపల్లికి విచ్చేశారు. ఈ నేపథ్యంలో మంత్రికి టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున అపూర్వ స్వాగతం పలికాయి. ఇందులో భాగంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, బీసీ సెల్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్, నాదెండ్ల విద్యా సాగర్, నాగూర్ వలి, రామకృష్ణ ఆచారి, జెసిబి మధు సూదన్ రెడ్డి, తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ, గగన్, డ్యాన్స్ రెడ్డెప్ప, యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, బీదం గురునాథ్ యాదవ్, జీవి నాయుడు తదితరులు మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘన స్వాగతం పలికన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా మన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి నియోజకవర్గాన్ని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతా మన్నారు. ఇంతటి అఖండ స్వాగతం పలికిన టిడిపి నాయకులు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.



మంత్రి వెంట తంబళ్లపల్లె టిడిపి ఇంఛార్జ్ దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి, పుంగనూరు ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి (చల్లా బాబు)లు ఉన్నారు.

# ఘనంగా పీర్ల పండుగ మహెూత్సవం



లక్కిరెడ్డిపల్లి , జూలై 17 తరణం విలేఖరిమండలం కస్తూరి రాజు గారి పల్లె గ్రామం,సిద్ధకవాండ్లపల్లెలో, అత్యంత మహిమగల కొండయ్యపీరుకు,మంగళవారం రాత్రి గ్రామ ప్రజలు,భక్తులు, పాల్గొని మొక్కుబడులు చెల్లించుకునికులమతబేధాలకుఅతీతంగాభక్తితో పూజలు నిర్వహించి,పీర్లపండుగమహెూత్సవాన్నిజరుపుకున్నారు,ఈకార్యక్రమంలోకొండయ్య స్వామి వారసులు, విజయ భాస్కర్, దంపతులు, దేవదాస్, దంపతులు, డాక్టర్ భరత్ కుమార్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,బుధవారం ఉదయం వేకువ జామున, భక్తులు పీరును ఎత్తుకొని అగ్నిగుండము తొక్కి 260 సంవత్సరముల క్రితందైవ సంకల్పంతో,పీరు ప్రతిమనతనస్వహస్తాలతోతయారుచేసి జీవం పోసి, పండుగ జరుపుకోవడానికి ఆధ్యుడైన,ఆధ్యాత్మిక జ్ఞాని , శ్రీ యలంకూరి కొండయ్య సమాధి (కస్తూరి రాజు గారి పల్లె) లో గల ఆయన సమాధి వద్దకు పీరు చేరుకుని పూజలు నిర్వహించి అనంతరం పక్క గ్రామాల నుంచి వచ్చిన పీర్లు తో సలాములు అందుకని జల్దీకి బయలుదేరినాయి ఈ కార్యక్రమంలో పూజారులు భాష, బొమ్మన్ సాబ్, హుసేన్ బాషా, సిద్ధక రామచంద్రారెడ్డి, వెంకట్రామిరెడ్డి, రజాక్, ఖాదర్ భాషా, సిబ్యాల వెంకటరమణ అమర్నాథ్ రెడ్డి, బాల, మొదలగువారు పాల్గొని పీర్ల పండుగ మహెూత్సవాన్ని సంతోషంగా జరుపుకున్నారు.

# నందలూరులో బాలుర బిసి గురుకుల పాఠశాల ను నిర్మించండి

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్



రాజంపేట/నందలూరు.జూలై. 17 (తరణం ప్రతినిధి ) అన్నమయ్య జిల్లా నందలూరు మండలంలో బీసీ బాలుర గురుకుల పాఠశాలను నిర్మించాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ను కోరారు. బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బీసీ శాఖ మంత్రి సవిత కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో అధిక సంఖ్యలో బీసీ విద్యార్థులు ఉన్నారని వారికి అనుగుణంగా నందలూరు మండలంలో బీసీ గురుకుల పాఠశాలను నిర్మించాలని కోరానన్నారు. నందలూరు లో అన్ని వసతులు ప్రభుత్వ స్థలము మంచి వాతావరణం స్వచ్ఛమైన నీరు అన్నిటికీ అణువుగా ఉంటుందని మంత్రి దృష్టికి తీసుకపో వడం జరిగింది అన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.

# పైప్ లైన్ లీకేజీతో రోడ్డుపై చేరుతున్న నీరు

### -జారి పడుతున్న వాహనదారులు
### -చోద్యం చూస్తున్న అధికారులు



ముద్దనూరు జూలై 17 ( తరణం విలేకరి) ముద్దనూరు పులివెందుల ప్రధాన రహదారులోని ముద్దనూరు మండల పరిధిలోని కొట్టాలపల్లి బ్రిడ్జిపై పైప్ లైన్ లీకేజీ కావడంతో నీరు రోడ్డుపై చేరుతుందని స్థానికులు తెలిపారు. దీనివల్ల రోడ్డుపై వాహనచోదకులు రాకపోకలు ఇబ్బంది. పడుతున్నారు. గురువారం నాడు రోడ్డుపై నీరు ఉండడం వల్ల పులివెందులకు వెళుతున్న వాహనదారుడు జారీ కిందపడి కాలు విరిగిందని స్థానికులు తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు ప్రమాదాలు జరగకముందే. స్పందించి లీకేజీకి గురైన పైప్ లైన్కు మరమ్మత్తులు చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు.

# రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో అతికారి క్రిష్ణ



సిద్ధవటం జూలై 17(తరణం విలేఖరి) రాజంపేట జనసేన పార్టీ నాయకులు తిరుపతి ఎన్నికల పరిశీలకులు అతికారి క్రిష్ణ తిరుపతి నగరంలోని తిరుపతి బైపాస్ రోడ్డులో బుధవారం నూతనంగా ప్రారంభించిన మధు ప్యారడైజ్ హెూటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు ఈ సందర్భంగా హెూటల్ యజమాని మధు కుటుంబ సమేతంగా అతికారి క్రిష్ణ గారిని శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యెద్దల విజయ్ సాగర్, బలిజ సేన అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు నరసింహ, జనసేన పార్టీ రాయలసీమ జోన్ కన్వీనర్ మణి, బలిజసేన జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్, గంగయ్య, విజయ్, అవ్వారు రవిశంకర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలో భీష్మ ఏకాదశి వేడుకలు

**- భక్తులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**
**- ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న టిటిడి**
**- జిల్లా నుండే కాక రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు రాక**



ఒంటిమిట్ట జూలై 17 తరణం విలేఖరి రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో బుధవారం తిరుపతి తిరుమల దేవస్థానం ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేకువ జామున ఏకశిలపై వెలసిన సీతారామ లక్ష్మణ మూర్తులకు అభిషేకాలు, పారాయణాలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు వచ్చి ఏకశిలపై వెలసిన సీతారామలక్ష్మణ మూర్తులను దర్శించుకున్నారు. టిటిడి వారు భక్తులకు అన్ని ఏర్పాట్లు కల్పించారు. స్వామివారి దర్శనానంతరము తిరుపతి తిరుమల దేవస్థానం వారు అందిస్తున్న తీర్థప్రసాదాలను, అన్న ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం అద్భుతంగా ఉందని కొనియాడారు. కోదండ రామాలయంలో టీటీడీ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయని భక్తులు కొనియాడారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని వారు కోరారు. భీష్మ ఏకాదశి గురించి ఆలయ ప్రధాన అర్చకులు వీణా రాఘువాచార్యులు మాట్లాడుతూ నేటి నుండి దక్షిణాయనము ప్రారంభమవుతుందని అన్నారు. ఈరోజు విష్ణు నామ పారాయణము, సహస్ర నామ అర్చనలు, ఉపవాసాలు భక్తులు నిర్వహిస్తూ ఉంటారన్నారు. విష్ణు సహస్రనామ పారాయణం చేయడము ఎంతో శ్రేయోధాయకమని అన్నారు. ఏకాదశులు నెలకు రెండు వస్తాయని, సంవత్సరానికి 24 ఏకాదశులు వస్తాయని, వాటిలో ముఖ్యమైనవి ముక్కోటి ఏకాదశి, తొలి ఏకాదశి అన్నారు. తొలి ఏకాదశి ప్రారంభంతో పండుగలు వరుస కడతాయని వారు తెలిపారు. విష్ణు నామ పారాయణం చేయడం వల్ల ఎటువంటి గ్రహ దోషాలు గాని, వాస్తు దోషాలుగానే ఉండవని వారు తెలిపారు. ప్రొద్దుటూరు కు చెందిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస భజన మండలి వారు సంజీవరాయ స్వామి ఆలయంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. టిటిడి అధికారులు డిప్యూటీ ఈవో నటేష్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## మన్నూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా తొలి ఏకాదశి పూజలు




రాజంపేట,జులై.17 (తరణం ప్రతినిధి)రాజంపేట పట్టణ పరిధిలోని మన్నూరులో గల శ్రీ గోదామహాలక్ష్మి సమేత ఐరావత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం తొలి ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. ముందుగా స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి, చక్కగా అలంకరించారు. అనంతరం ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మన్నూరు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ

**-ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్**




కడప జిల్లా 17 (తరణం బ్యూరో) కడప నగరంలోని హెూమియోపతి కాలేజ్ దగ్గర ఏ.ఎస్.ఆర్ నగర్ లో వెలసి ఉన్న పీర్ల చావిడి మకాన్ లో పవిత్రమైన మొహరం పండుగను పురస్కరించుకొని పీర్ల చావిడి కార్యక్రమాన్ని నిర్వాహకులు ఎస్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ సంఘ సేవకులు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ సలావుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతికగా పీర్ల చావడి పండుగ నిలుస్తుందన్నారు. గత 21 సంవత్సరాల నుండి పీర్ల పండుగను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. భక్తులకు షరబత్, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీర్ల చావిడి కమిటీ సభ్యులు, హిందూ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా భజనలు, అన్నదానం





బ్రహ్మంగారి మఠం, జులై 17(తరణం విలేఖరి) : పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠం సమీపంలోని శ్రీ కనుమ పోలేరమ్మ గుడికి కుసంతా దూరంలో వున్న జండా బోడ్ వద్ద తొలి ఏకాదశి సందర్భంగా పంచాయతీ 5 వ వార్డు మెంబర్ వజ్రాల బ్రహ్మయ్య ఆధ్వర్యం లో బుధవారం భజనలు, అన్నదానం నిర్వహించడం జరిగింది. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జీవించే రోజుల్లో తనతోపాటు ప్రియ శిష్యుడు శ్రీ సిద్ధయ్యను వెంట పెట్టుకుని దేశ సంచారం నిమిత్తం వెళ్లే సమయంలో జండా బోడ్ (కొండమీద) కొద్ది సేపు సేదతీరుతూ వెళ్లడం జరిగేది. అదే క్రమంలో వారి భక్తులు బోడ్ మీద కార్తీక పౌర్ణమి సందర్భంగా భజనలు చేస్తూ స్వామివారిని భక్తితో ఆరాధించేవారు. కొన్ని ఏండ్ల పాటు అదే అనవాయితీ కొనసాగినప్పటికి కాలక్రమేణా గురు శిష్యులు సంచరించిన ఆ జండా బోడ్ ప్రాంతంలో స్థానికులు గాని, భక్తులు గాని కొన్ని ఏండ్ల పాటు అక్కడికి వెళ్లక పోవడం విచారకరం. ఎంతో చరిత్ర కలిగిన జండా బోడ్ ప్రాంతాన్ని పూర్వపు వైభవం తీసుకురావడానికి బ్రహ్మంగారి మఠం కొత్తూరు గ్రామానికి చెందిన 5 వ వార్డు మెంబర్ వజ్రాల బ్రహ్మయ్య చొరవ తీసుకొని ఆ ప్రాంతాన్ని కొద్ది కొద్దిగా అభివృద్ధి చేస్తూ కొండపైకి విద్యుత్ ద్వీపాలు వేయడంతోపాటు భక్తులు వెళ్ళడానికి వీలుగా దారికూడ సిద్ధం చేశారు. బద్వేలుకు చెందిన ఓ దాత వినాయకుడు, శివలింగం రాతి విగ్రహాలను ఇవ్వడంతో కొండకు వెళ్లే దారిలో అక్కడ అక్కడ ప్రతిష్టించారు. తొలి ఏకాదశి బుధవారం కొందరు దాతల సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించారు. నరసన్న పల్లెకు చెందిన భజన బృందంచే భజనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ జెండా బోడ్ మరింత అభివృద్ధి చెందడానికి దాతలు ముందుకొచ్చి పూర్వ వైభవం సంతరించుకోనడానికి సహకరించాలని ప్రస్తుత జెండా బోడ్ నిర్వాహకులు 5 వ వార్డు మెంబర్ వజ్రాల బ్రహ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన గురువులు సోమిరెడ్డి పల్లె బ్రహ్మయ్య, సోమిరెడ్డి పల్లె అభిలాష్ వారి బృందం పాల్గొన్నారు.

## అమ్మ చెరువు మిట్టలో పారిశుద్ధ్య పనులు సీజనల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన.




మదనపల్లి జులై 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం ఒకటవ వార్డు లో అమ్మ చెరువు మిట్ట ఏరియాలో ఎమ్మెల్యే షాజహాన్ భాషా ఆదేశాల మేరకు పారిశుద్ధ్య పనులు చేయించి, సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని టిడిపి వార్డు అధ్యక్షులు మల్లి కార్జున నాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక రహదారి పైన వున్న చెత్త దిబ్బలను మునిసిపల్ పారిసుధ్య సిబ్బంది ద్వారా శుభ్రం చేయించి ఆరోగ్య కరమైన వాతావరణం నెల కొల్పే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగె ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తూ సీజనల్ వ్యాధుల కు ప్రజలు దూరంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్త లు పాటించాలో అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పారిశుభ్రంగా వుంచు కోవడం ద్వారా అందరూ ఆరోగ్యం గా ఉ ంటారన్నారు. ముఖ్యం గా వర్షా కాలంలో మరిన్ని జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు.

## అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయవాదులకు సన్మానం




కడప జూలై 17 ( తరణం బ్యూరో) కడప నగరంలోని ట్రంక్ రోడ్ లో ఉన్న మౌలానా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మౌలానా సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వర్యంలో ప్రముఖ సీనియర్ న్యాయవాదులు డాక్టర్ ప్రభాకర్ జాల, బి.ఎన్ అక్బర్ అలీ ఖాన్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప చార్టెడ్ అకౌంటెంట్ బ్రాంచ్ మాజీ చైర్మన్ ఆడిటర్ సి.ఏ.కె ఖాజా హుస్సేన్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాది వృత్తి చాలా పవిత్రమైందని, అటువంటి గొప్ప వృత్తిలో న్యాయవాదులుగా సేవలందిస్తున్న డాక్టర్ ప్రభాకర్ జాల కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ అచీవర్స్ అవార్డు, ది ఛాంపియన్ షిప్ ఫ్రీ లీగల్ ఏడ్ ప్యానల్ అడ్వకేట్ అవార్డు, యూనివర్సల్ ప్రెస్టేజ్ రికగ్నేషన్ అవార్డు, మాజీ నామినేటెడ్ లోక్ అదాలత్ సభ్యులు, బార్ అసోసియేషన్ మాజీ సెక్రెటరీ, ఇంటర్నేషనల్ హుమెన్ రైట్స్ అవార్డు గ్రహీత, రవీంద్రనాథ్ ఠాగూర్ పురస్కార్ అవార్డు గ్రహీతగా జిల్లా నుండి అంతర్జాతీయ స్థాయి వరకు పలు అవార్డులను పొందడం చాలా గొప్ప విషయం అన్నారు. హైకోర్టు న్యాయవాదిగా బి.ఎన్ అక్బర్ అలీ ఖాన్ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ డ్రైవింగ్ స్కూల్ అధినేత సయ్యద్ కలీం బుఖారి, సొసైటీ సభ్యులు సిద్ధిక్ అలీ అహ్మద్, సయ్యద్ సుల్తాన్ సలావుద్దీన్, సంఘ సేవకులు ఎస్ ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలపాలి..

**గూడూరు ఎమ్మెల్యే కు వినతిపత్రం**
**అందజేసిన గూడూరు పోలీసులు**
**అసెంబ్లీ సెషన్స్ లో మాట్లాడతా..**
**ఎమ్మెల్యే సునీల్ కుమార్**





నెల్లూరు జూలై 17(తరణం బ్యూరో )తిరుపతి జిల్లాలో ఉన్న గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలపాలని పలువురు పోలీసులు ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్ కు విన్నవించారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పోలీసు సిబ్బంది ఆయన కలిసి గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని వారు వినతిపత్రం అందజేశారు. పనుల నిమిత్తం తిరుపతి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే సునీల్ కుమార్ వారు వివరించారు. గూడూరు నెల్లూరు జిల్లాలో కలిపేందుకు ప్రజలు అందరితో కలిసి పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ నెలలో జరిగే అసెంబ్లీ సెషన్స్ లో మాట్లాడుతామని సునీల్ కుమార్ హామీ ఇచ్చారు.

# డ్రగ్స్ రహిత సమాజంపై సైబరాబాద్ పోలీసులకు అవగాహన సదస్సు

### యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి..డీసీపీ సృజన





శేరిలింగంపల్లి, జూలై 17 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ (వి అండ్ సీఎస్ డబ్ల్యూ) డీసీపీ సృజన కర్ణం అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో మాదకద్రవ్య వినియోగంపై సైబరాబాద్ పోలీసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ సృజన మాట్లాడుతూ..గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవు తుందన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామన్నారు. డ్రగ్స్ కు సంబంధించిన ఫిర్యాదుల కోసం 87126 71111 కి కాల్ చేయండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. అమృత ఫౌండేషన్ ఎన్జీఓ డైరెక్టర్ పరిశోధక సైకాలజిస్ట్ దేవికా రాణి కూడా ఈ సమస్యను ఉటంకిస్తూ, “యువతులు మత్తుపదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మాదకద్రవ్యాల వినియోగం వారి భవిష్యత్తులను అంధకారంగా మారుస్తుంది, వారు ఇలాంటి పదార్థాలకు దూరంగా ఉండాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, అమృత ఫౌండేషన్ ఎన్జీఓ డైరెక్టర్, పరిశోధక సైకాలజిస్ట్ దేవికా రాణి, వి అండ్ సీఎస్ డబ్ల్యూ ఏసీపీ ప్రసన్న కుమార్, ఇన్ స్పెక్టర్ సునీత, ఏహెచ్ టీ యు ఇన్ స్పెక్టర్ జేమ్స్ బాబు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ఆర్ఎంపి, పిఎంపీలు రుణపడి ఉంటాం

### .డాక్టర్ రమేష్



శేరిలింగంపల్లి, జూలై 17 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆర్ఎంపి, పిఎంపీ లు రాష్ట్రమంతట సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయాలి అని డాక్టర్ రమేష్ అన్నారు. సీఎం రేవంత రెడ్డి ఆర్ఎంపి లకు శిక్షణ ఇచ్చి ట్రైనింగ్ పొందినట్లు సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఒక జీవోను తయారు చేయమని అధికారులకు సూచించడం హర్షించదగ్గ విషయమని, 40 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో జిల్లాలలో ఆర్ఎంపి, పిఎంపి లు పనిచేస్తున్నామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దివంగత మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి సర్టిఫికెట్లు ఇస్తానని జీవో తెచ్చి అంతలోనే మరణించారు అని, సీఎం రేవంత్ రెడ్డి మాకు ఈ అవకాశం కల్పిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీపీ, ఎంపీల 40 సంవత్సరాల కల నెరవేరుస్తు న్నందుకు డాక్టర్స్ అందరి తరపున హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని ఆర్ఎంపి, పిఎంపి తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డాక్టర్ రమేష్ పత్రిక ముఖంగా తెలియజేసారు.

# ముజఫర్ అహమ్మద్ నగర్ లో పేద ప్రజల ఇండ్ల కు ఇచ్చిన నోటీసులను ఉప సంహరించుకోవాలి

### హెచ్ఎండిఏ అధికారులకు..ఎంసిపిఐ యు నాయకుల వినతి




శేరిలింగంపల్లి, జూలై 17 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి మండలం మియాపూర్ పరిధిలోని ముజఫర్ అహమ్మద్ నగర్ లో 35 సంవత్సరాల నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఇచ్చిన నోటీసులను ఉపసవారించు కోవాలని ఎంసిపిఐ యు గ్రేటర్ హైదరాబాద్ నాయకత్వం హెచ్ఎండిఏ కార్యాలయం అమీర్ పేట్, మైత్రి వనంలోని హెచ్ఎండిఏ కార్యాలయం లోని హెచ్ఎండిఏ కమిషనర్, సెక్రటరీ, ఎస్టేట్ ఆఫీసర్ లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ (యు)గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ.. మియాపూర్ 100 సర్వే నంబర్ లోని ముజాఫర్ అహమ్మద్ నగర్ లో 35 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరచుకొని ఎంసిపిఐ (యు) ఆధ్వర్యంలో కనీస మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాలు చట్టబద్ధత చేయాలనే విజ్ఞప్తుల మేరకు ఆనాటి పూరపాలక సంఘం నేటి జిహెచ్ఎంసి, జలమండలి, రెవెన్యూ అధికారులు అలాగే ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు ఇంటి నంబర్లు రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇంటింటికి మంచినీటి సౌకర్యం వీధి దీపాలు లాంటి అనేక మౌలిక వసతులు కల్పించినారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో అర కొర జీవితాలను కొనసాగిస్తూ సంవత్సరాల తరబడి నిలువ నీడ ఏర్పాటు చేసుకున్న బడుగు బలహీన వర్గ ప్రజలకు హెచ్ఎండిఏ అధికారులు నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. మియాపూర్ పరిధిలోని అనేక సర్వే నెంబర్ల లో ప్రభుత్వ భూములను భూ బకాసురులు రాజకీయ నాయకుల అండదండలతో కబ్జాలు చేసి భవన అంతస్తులు కడుతున్నారని ఎంసీపీఐ (యు) అనేకసార్లు విజ్ఞప్తులు చేసిన పట్టించుకొని అధికారులు ముజఫర్ అహమ్మద్ నగర్ లో సంవత్సరాల తరబడి నివాసాలు ఉంటున్న వారికి నోటీసులు ఇచ్చి పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మీరు ఇచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించు కోవాలని విన్నవించగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ (యు )రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ ఇస్లావత్ దశరథ్ నాయక్ తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పి భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో గోడ ప్రతి ఆవిష్కరణ



ఖానాపూర్ జులై 17(తరణం బ్యూరో) తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవస్థాన ప్రాంగణంలో ఈనెల 26 27 28 తేదీల్లో హైదరాబాద్లో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్ పో కార్యక్రమ గోడప్రతులను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అయిట్ల ప్రవీణ్ కుమార్ , జిల్లా ప్రధానకార్యదర్శి చింతామణి శ్రీనివాస కృష్ణ స్వామి,సీనియర్ ఫోటోగ్రాఫర్ పడిగెల కాశీనాథ్,జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జ్ బాంబేస్టూడియో గంగాధర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సగ్గం వంశీ , ఖానాపూర్ మండల అధ్యక్షులు గుగ్గిళ్ల ఎల్లయ్య ఉపాధ్యక్షులు పెద్ది నర్సయ్య,కోశాధికారి జంజిరాల రాజేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిగేటి మల్లేష్ ,కోర్ కమిటి అధ్యక్షులు లవకుమార్ ,దోనకంటి శ్రీనివాస్ ,తలారి సాయికుమార్ ,సత్యం,గౌరీకర్ రాజు ,పులి శ్రీనివాస్,కశావేని నాగరాజుఇసారపునవీన్,మదిరెసతీష్,రామ్మతుల నవీన్ ,సుమన్ , శ్రీకాంత్,మామిడాల నవీన్,గాండ్ల రాజశేకర్,నాగావాత్నాగరాజు,షేక్ ముజాహిద్,గుమ్ముల రవితేజ లు పాల్గొన్నారు ఇట్టి ఎక్సపో సదవకాశాన్ని నిర్మల్ జిల్లా ఫోటో %ఉ% వీడియోగ్రాఫర్స్ అందరూ సద్వినియోగం చేసుకోవాలనికోరారు

# తొలిఏకాదశి పండుగ విశిష్టత




శేరిలింగంపల్లి, జులై 17,(తరణం ప్రతినిధి):హిందువుల తొలి పండుగ, తొలి ఏకాదశి ఆషాఢ మాసంలో చిత్తూరు మాస దీక్షలు ఏకాదశి రోజు నుంచి ప్రారంభమై కార్తీక పౌర్ణమి ఏకాదశితో చాతుర్మాస దీక్షలు పూర్తవుతాయి. తెలంగాణాలో దీన్ని పెద్ద ఏకాదశి, చేగోల్ల పండుగగా పిలుస్తారు ఈ పండుగకు శాస్త్రీయంగా సాంస్కృతిక పరంగా ఎంతో విశిష్టత ఉంది. దీన్న శయనైకాదశి అని, హరివాసరము, పేలాల పండు గ అని కూడా పిలుస్తారు. ఏడా దిలో 24 ఏకాదశలు వస్తాయి. వీటిలో ఆషాఢ శుద్ధ ఏకాదశి తొలి ఏకాదశిగా పిలుస్తారు. శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై నాలుగు నెలల పాటు శయనిస్తాడు. అక్టోబర్ లేదా నవంబర్ నెలలో వచ్చే ప్రబోధిని ఏకాదశి తిరిగి మేల్కొంటాడు. ఈ నాలుగు నెలల స్వామి వారు పాతాళ లోకంలో బలి చక్రవర్తి వద్ద ఉండి కార్తీక పౌర్ణమి నాడు తిరిగి వస్తాడని పురాణ కథ ఒకటి ఉంది. విష్ణు చేసే యాగ నిద్ర అనేది భూమిపై రాత్రి సమయాలు పెరుగుతాయి. అన్నదానికి సూచన ప్రజల్లో నిద్ర సమయాలు పెరుగుతా యి. భవిష్యత్ పురాణంలో కృష్ణుడు ధర్మరాజుకు ఏకాదశి మహత్యం వివరించాడని ఉంది. దానిని ఉత్తన ఏకాదశి అంటారు. ఆ తర్వాత రోజు వచ్చే ద్వాదశిని క్షీరాబ్ది ద్వాదశి అంటారు తళజంఘుడు అనే రాక్షసుని కుమారుడగు మురాసురునితో యుద్ధంలో గెలవలేక అలసిపోయిన విష్ణు తన శరీరం నుంచి జనింప జేసిన కన్యకనే ఏకాదశి అంటారు. ఏకాదశి వ్రతాన్ని రుక్మగందులు మోహిని రూపంలో వచ్చి ఏకాదశిపూట పొందుకోరిన రంభను తిరస్క రించాడట ప్రస్తుతం మఠాధి పతులు సన్యాసం చేసుకున్న వారు మాత్రమే ఈ వ్రతాన్ని ఆచరిస్తున్నారు. చతుర్మాస దీక్ష చేపట్టిన వారు నాలుగు నెలలపాటు ప్రయాణాలు చేయరు. కామ క్రోధాలను విసర్జిస్తారు ఆహారం విషయంలో కొన్ని నిషేధాలు పాటిస్తారు. జొన్న పేలాలు బెల్లం కలిపి దంచి పిండి చేస్తారు. రైతులు ఆ రోజున కచ్చితంగా పేలపిండి తింటారు. పురాణము సాంఘికం ప్రకారము సూర్యవంశంలో ప్రఖ్యాత రాజు మాంధాత అతడు ధర్మం తప్పడు. ఒకసారి తీవ్ర కరువు వచ్చి ప్రజలు పడుతున్న పాట్లను గమనించి అంగీరసముని సూచనపై ఈ శైనైయిక ఏకాదశి వ్రతాన్ని భక్తి తో చేస్తాడు. దాంతో ఆ రోజు విష్ణువు నిద్రలోకి వెళ్తారా..?వర్షంవచ్చి కరువుతీరి ప్రజలు సుఖంగా ఉన్నారని పురాణాలు చెబుతున్నాయి. విష్ణువు సర్వవ్యాపి అని అర్థం. మరి విష్ణువు యోగనిద్రకు ఎలాపోతాడు అనే సందేహం కలుగుతుంది. ఇప్పటివరకు ఉత్తరదిక్కుగా ప్రయాణించిన సూర్యుడు దక్షిణ దిక్కుకు వాలుతాడు అంటే ఈరోజు మొదలుగా తక్షణ దిక్కుగా ప్రయాణిస్తాడు. దానినే సాధారణ పరిభాషలో నిద్రపోవడం అని అభివర్ణించారు. స్వామి నిద్రపోతే పూజలు ఎవరికి చేయాలని సందేహం రావచ్చు? ఈ నెలలోనే ప్రకృతిలో పర్యావరణంలో మార్పులు వస్తాయి తద్వారా మన శరీరానికి జడత్వం వచ్చి అనేక రోగాలు చుట్టు ముడతాయి. ఉపవాసం వల్ల జీర్ణ కోశం పరిశుద్ధమై దేహం నూతన ఉత్తేజాన్ని పొందుతుంది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో ఎదుర్కోవడానికి ఈ ఉపవాస నియమాలు ఏర్పడ్డాయి. దీనివ ల్ల మానవులు కామ క్రోధాలను విసర్జిస్తారు ఏకాదశి రోజు చేసే చేగోళ్లు, పిండి వంటలు ఇతర ఆరపదార్థాలు ఈ కాలంలో ఉండే శీతల స్థితిని అంటే గ్రీష్మ ఋతువు ముగిసి వర్ష ఋతు వు ప్రారంభమయ్యే సమయం కాబట్టి ఈ ఆహార పదార్థాలు రోగ నిరోధక శక్తిని పెంపొంది స్తాయి. వర్షాకాలంలో రోగాల బారిన పడకుండా కాపాడు తాయి. మానవజాతి ఉద్ధరించ దానికి సాక్షాత్తు శ్రీహరే ఏకాదశి ఏర్పాటు చేశాడని ఏకాదశి వ్రతాన్ని నియమని నిష్టలతో ఆచరించిన వారు అన్ని సమస్యల నుంచి విముక్తి పొందడమే కాదు మరణాంతరం వైకుంఠానికి చేరుకుంటా రని పద్మ పురాణంలో పేర్కొన్నారు. దీనికి మరొక కథ కూడా ఉంది మహావిష్ణు వరంతో అన్నంలో దాగిన పాప పురుషుడు బ్రహ్మ పాలభాగం నుంచి కిందపడిన చెమట బిందువుల అవతరించిన రాక్షసుడు తమ నివాసానికి చోటివ్వమని అడిగారు అప్పుడు బ్రహ్మ ఏకాదశినాడు పూజించే వారి అన్నంలో నివసించమని వరం ప్రసాదించాడు. దీంతో ఈ రాక్షసులు ఇద్దరు ఆరోజు అన్నంలో ఉంటారు కాబట్టి ఉదారంలోకి చేరి క్రిములుగా మారి అనారోగ్యాన్ని కలిగిస్తారని మన పురాణాలు హెచ్చరిస్తున్నాయి.

# సంగారెడ్డి జిల్లా లో బీజేపీలో భారీ చేరికలు




పఠాన్ చేరు, జూలై 17 (తరణం ప్రతినిధి):ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై సంగారెడ్డి జిల్లా ఐ ఎన్ టియుసీ లీగల్ సెల్ కన్వీనర్, ప్రముఖ న్యాయవాది రామారావు, రాజు, సంతోష్ గౌడ్, బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సమక్షంలో, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో పఠాన్ చేరు డివిజన్ అధ్యక్షుడు నాగసాని నరేష్ కుమార్ ముదిరాజ్ అధ్యక్షతన పార్టీలో చేరారు. జిల్లా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, మాణిక్ రావు, అనంతరావు కుల్కర్ణి అన్నగార్లు, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎందాడి సునీల్ కుమార్, ఉపాధ్యక్షుడు మోహన్ ముదిరాజ్, డివిజన్ బిజెవై ఏమ్ నాయకుడు పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురి చేసి తప్పించుకున్న ట్రాక్టర్ తో సహా నిందితుడి అరెస్ట్

## చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను ప్రశంసించిన ఎస్పీ జానకి షర్మిల




నిర్మల్ జులై 17(తరణం బ్యూరో ) గత నెలలో నిర్మల్ జిల్లా భైంసా సర్కిల్లో డాక్టర్ తో వ్యక్తిని ఢీకొని బ్రతుకు కారణమై తప్పించుకుని తిరుగుతున్న నిందితుని ట్రాక్టర్ తోసహా తానూరు పోలీసులు బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు వివరాల్లోకి వెళితే హిట్ అండ్ రన్ జూన్ 12 రోజున మధ్యాహ్నం సుమారుగా 2 గంటల సమయంలో హంగర్గ నుండి ఎల్వి రోడ్డు మార్గంలో మోటార్ సైకిల్ పై వెళ్తున్న గంగారెడ్డి యాక్సిడెంట్ లో మృతి చెందటం జరిగిందని తెలిపారు . ఈ యాక్సిడెంట్ చేసినవ్యక్తి వెహికల్ తో పారిపోవటం జరిగింది. అంతే కాకుండా ఎక్కడ కూడా నిందుతుడు లొంగి పోలేదు తరువతైనా పోలీసు స్టేషన్ కి వచ్చి నేరం ఒప్పుకోలేదని పోలీసులు అన్నారు ఎస్. పి. డా. జానకీ షర్మిల ఆదేశాల మేరకు భైంసా ఏ. ఎస్. పి అవినాష్ పర్యవేక్షణలో సి. ఐ ముధోల్ ఎస్. ఐ. తానూర్ పోలీసులు హెడ్ కాన్స్టేబుల్ పాండు శివరాం లు ఒక ప్రత్యేక టీంగా ఏర్పాడి పోలీసు శాఖ లో గల నూతన సాంకేతిక పరిజ్ఞానం తో చాకచక్యంగా వ్యవహరించి అట్టి యాక్సిడెంట్ చేసినటువంటి ట్రాక్టర్ ను డ్రైవర్ను గుర్తించడం జరిగింది. అట్టి ట్రాక్టర్ తరోడ గ్రామానికి చెందినదిగా తరుడ నుంచి ఇటుక లోడుతో బెంబర్ గ్రామానికి వెళ్తుండగా హంగీర్గ గ్రామ శివారులో అదే డైరెక్షన్ లో వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో గంగారెడ్డి మరణించడం జరిగింది ఇట్టి ఆక్సిడెంట్ చేసిన ట్రాక్టర్ ను నిడుతున్ని గుర్తించడంలో తానురు పోలీసు స్టేషన్ యొక్క హెడ్ కానిస్టేబుల్ పాండు హెడ్ కానిస్టేబుల్ శివరాం లను భైంసా ఏ. ఎస్. పి అవినాష్ ఐపిఎస్ ప్రశంసించారు.

# సదర్ మాట్లో నిండిన నీరు రైతుల్లో ఆనందం



ఖానాపూర్ జులై 17(తరణం బ్యూరో ) ఖానాపూర్ కడెం మండల రైతంగానికి జీవనాధారమైన ఖానాపూర్ మండలంలోని సూర్జపూర్ మేడమ్ పల్లి సమీపంలో గల సదర్ మాట్ కెనాల్ నిరు నిండిపోయి రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది జలంతో పూర్తిగా నిండిపోయి జలకలను చూడడానికి పర్యాటకులు ఎగబడుతున్నారు మండలంలోని గ్రామంలో వేసుకున్న పంట కోసం సదరు మాట్ ఆయకట్టు నుంచి నీటిని వదలాలని ఖానాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనికెని దయాకర్ మాజీ సర్పంచ్ గులావత్ రాజేందర్ సూర్జాపూర్ తాజా మాజీ ఎంపిటిసి జంగిల్ శంకర్ రాజేందర్ కిషన్ బక్క శెట్టి వెంకట్ తదితరులు రైతన్న తరపున తీర్మానం చేశారు రైతన్న గారికి సరిపడ నీరు వదలాలని హాయ్ గట్టు రైతన్న కూడా ఒక ప్రకటనలో కోరుకుంటున్నాను

# నిర్మల్ జిల్లాలో రైతు రుణమాఫీ సంబరాలు

నిర్మల్ జులై 17(తరణం బ్యూరో ) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితర మంత్రివర్గంతో చర్చించి రైతు రుణమాఫీ పథకాన్ని నేటి నుండి అమలు కానుంది దరిమిలా కాంగ్రెస్ పార్టీ తరఫున నిర్మల్ జిల్లాలో గురువారం సంబరాలు జరుపుకోనున్నారు ప్రభుత్వ నిర్ణయాలు పార్టీ ఆదేశానుసారం ఆయా రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతాంగం తిలకించేలా రుణమాఫీ లాంచన కార్యక్రమాన్ని రైతాంగం తో పాటు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గం ద్వారా తెలియ వచ్చింది ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలోని నిర్మల్ ముధోల్ ఖానాపూర్ నియోజకవర్గంలోని ఆయా మండల కేంద్రాలతో పాటు ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీహర్రావు తెలిపారు కార్యక్రమాన్ని ఖానాపూర్ నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా స్థానిక ఎమ్మెల్యే అత్యంత సన్నిహితులు వెద్మ బొజ్జు పటేల్ చేపడుతున్నారు ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు వ్యవసాయ అధికారులు విజయవంతంగా జరగడానికి పూనుకోవాలన్నారు ఇందులో రైతాంగంపాల్గొనాలని ఎమ్మెల్యే బొజ్జపటేల్ కోరారు కోరారు

# గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల బకాయిలలను విడుదలపట్ల హర్షం

## ఐఎఫ్టియు అధ్యక్షులు ఎస్ రాజేష్

ఖానాపూర్ జులై 17(తరణం బ్యూరో )గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల పెండింగ్ బకాయిలు విడుదల చేయడాన్ని హర్షం ప్రకటిస్తున్నట్లు భారత కార్మిక సంఘాల సమాఖ్య నిర్మల్ జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ తెలిపారు. ఖానాపూర్ పట్టణంలోని విశ్రాంతి భవనంలో బుధవారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సునారికారి రాజేష్ మాట్లాడుతూ సఫాయి కార్మికులు ప్రజారోగ్యం కోసం తపించి పనిచేస్తున్న విషయం రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రతినెల సకాలంలో వేతనాలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులందరినీ యుద్ధ ప్రాతిపదికన క్రమ బద్దీకరించాలని,పిఎఫ్, ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె చేసిన నిర్లక్ష్యం చేసిందని, సమ్మె సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పంచాయతీ కార్మికులకు సంపూర్ణ మద్దతు పలికి అధికారం చేపట్టగానే సమస్యలు పరిష్కరిస్తామని మాట ఇచ్చారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంత్రులను అధికారులను కలిసి వినతి పత్రాలను అందించడం కూడా జరిగిందని, అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను విశాల దృక్పథంతో



పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కోరుతున్నాం.ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం లింగన్న, డివిజన్ నాయకులు మలవత్ జేవింధ్,మద్దినేని చిన్న రాజన్న,ముజం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిగ్గు..సిగ్గు ఇవేం మీడియాలు..ఇవేం డిబేట్‌లు..

## -జర్నలిజాన్ని భ్రష్టుపట్టిస్తున్న బద్మాష్‌గాళ్ళు
## -పెద్ద మీడియాలని చెప్పుకుంటూ చిల్లర ప్రసారాలు
## - నీతినియమాలు లేకుండా చర్చలు
## -ల్కైవ్‌లు గతితప్పిన మీడియాల్ని కలంతో కడిగేయాల్సిందే
## -డి.జే.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్

హైదరాబాద్ జూలై 17 (తరణం బ్యూరో) మీడియాలు ప్రజాస్వామ్యానికి కావలి, మీడియా పాత్ర.ప్రజలకి,ప్రభుత్వాలకి మధ్య వారధిగా ఉంటూ నిత్యం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి.అందుకే మీడియాని ఫోర్త్ ఎస్టేట్‌గా పిలుస్తారు.అంతటి మహోన్నతమైన మీడియా నేడు కొందరు మూలంగా గతితప్పింది అని డి.జే.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్ అన్నారు.కొన్ని అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణి అవుతున్న వాటికి చీకటి..వెలుగు, మంచి..చెడులకు తేడా తెలియకుండా పోయింది.కనీస జర్నలిజం విలువలను పాటించకుండా తమ ఇష్టారీతిన వ్యవహరిస్తూ ఉన్మాదంగా ప్రవర్తించడంపై సభ్యసమాజం ఛీకొట్టే పరిస్థితి దాపురించింది. తాము రాసిందే నిజం..తాము చూపిందే రాజ్యాంగం అనే తరహాలో కొన్ని మీడియాలు తమకు అనుకూల పార్టీలకు తొత్తులుగా మారాయి.అసలు ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే ఇప్పుడున్న అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణి అవుతున్నవాటిల్లో మూడొంతులు పార్టీ మీడియాలే.రాజకీయ పార్టీలకు మీడియాలుంటే తప్పుకాదు కావచ్చు.కానీ తమ ప్రత్యర్థి పార్టీలను, నాయకులను ఇంగితం మరచి రాజకీయంగా దెబ్బతీస్తాం..కడుక్కోలేని విధంగా బురద పూస్తాం అనే ఉన్మాదానికి దిగజారడాన్ని తప్పుపట్టాల్సిందే.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కొన్ని అగ్రశ్రేణి మీడియాలని జబ్బలు చరుకునే మీడియాల భాష ..చూపెట్టే ప్రసారాలు..ఎంచుకున్న డిబేట్‌లు పూర్తిగా కల్లు కాంపౌండ్‌లు, సారా బట్టీల స్థాయికి దిగజారిందని చెప్పడానికి సిగ్గుగా ఉంది.మన ప్రసారాలు..రాతలు సమాజం మీద తీవ్ర ప్రభావాన్ని చూపెడతాయనే విషయాన్ని మరచిన కొందరు జర్నలిస్టులు వివిధ టీవీల్లో చర్చల పేరిట నేడు చూపెడుతున్న విషయాలు సమాజానికి చేటు కల్గించేవే.ప్రభుత్వలోపాలను సరిచేసుకునే విధంగా ప్రజాసమస్యలే ప్రధాన అజెండాగా ఉండాల్సిన ఆ మీడియాలు కేవలం ఓ మహిళ శీలాన్ని పరీక్షించడానికి రోజుల తరబడి ఉపయోగిస్తున్నాయంటే ఇవి ఏ తరహా మీడియాలో అర్థం చేసుకోవచ్చు.ఇటీవల ఓ యూట్యూబర్ చిన్న పిల్లలను,మహిళలను కించపరుస్తూ అసభ్యకరంగా మాట్లాడటం చూశాం.ఆ వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి.సదరు యూట్యూబర్‌పై కేసు నమోదయి కటకటాలపాల్కైన సంగతి తెలిసిందే.ఆ సంఘటన మరవకముందే ఏపీలో ఓ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబ విషయాన్ని మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్న కొన్ని మీడియాల దిగజారుడు వ్యవహారంపై ప్రజలు ఛీకొడుతున్నారు. దేశంలో ఏ సమస్యలు లేవన్నట్లు ఓ రాజకీయ నాయకుడికి సదరు మహిళా ఉద్యోగితో సంబంధాన్ని అంటకడుతూ రోజుల తరబడి చర్చలు చేయడం ముమ్మాటికి నీతి తప్పిన జర్నలిజమే.ఈ విషయంలో ఓ రాజకీయ నాయకుడిని ఇరుకున పెట్టాలనే ఉద్దేశంతో ఓ వర్గం మీడియా సదరు మహిళా ఉద్యోగిపై అసభ్య చర్చలు చేయడంతోపాటు ఆమె పరువును పూర్తిగా బజారున పెట్టి, ఆమె గౌరవాన్ని అత్యంత హీనంగా కించపర్చే చర్యలకు పూనుకోవడం ఖండించాల్సిందే. గమ్మత్తైన విషయం ఏంటంటే ఈ మీడియాలో కొద్ది రోజుల క్రితం ఆడపిల్లలను కించపరుస్తూ ఓ యూట్యూబర్ డార్క్ కామెడీ చేశాడని నానా రాద్ధాంతం చేశాయి. సదరు యూట్యూబర్‌కి ఉరిశిక్ష వేయాలనే తరహాలో చర్చలు చేపట్టడం మరింత విశేషం.సరిగ్గా వారం తిరగకముందే ఓ గిరిజన మహిళ ఇంటి విషయాన్ని సభ్యసమాజం సిగ్గుపడేలా చర్చలు చేస్తూ ఆ మహిళ పరువును నడిబజార్లోకి తీసుకొచ్చింది ఈ మీడియాలే..ఈ మీడియాలో పనిచేసే జర్నలిస్టులే.మరి ఇప్పుడు వీరికి ఏ రకం శిక్షలు వేసుకుంటారో వారికే తెలియాలి.ఇక కొన్ని ప్రధాన మీడియాలు



తమ ప్రసారాలకు,డిబేట్లకు,లైవ్ ప్రోగ్రాంలకు పెట్టుకునే హెడ్డింగ్‌లు,థంబ్‌నైల్స్ పూర్తిగా దిగజారి ఉంటున్నాయి.ఒక 15 సంవత్సరాల క్రితం దాదాపు అన్ని మీడియాలు,పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులకు ఓ ప్రధాన పాఠాంగా అక్కడి సంపాదకులు,సీనియర్ జర్నలిస్టులు నేర్పేవారు.ఒక్క పదం కూడా బూతు ఉండరాదనే ఆంక్షలు ఉండేవి.ఉదాహరణకు పసుపుకు మద్దతు ధర ఎక్కడ? అని రాయాల్సి వచ్చే సందర్భంలో పసుపుకు అనే పదంలో చిన్న బూతర్థం దొర్లుతుందనే కారణంతో 'పసుపునకు మద్దతు ధర ఎక్కడ? అని తప్పక మార్చి రాయించేవారు.ఇదీ నాటి జర్నలిజం స్థాయి..నాటి పాత్రికేయ విలువల గొప్పతనం.కానీ నేడు ఓ ముఖ్యమంత్రిని పట్టుకుని అరెయ్..ఒరేయ్..నీకు దమ్ముందా..మొగోడివా..తూ..నీ బతుకు..ఇలా రాయలేని బూతులను హెడ్డింగులుగా,థంబ్‌నైల్స్‌గా పెడుతూ అగ్రశ్రేణి మీడియాలని గొప్పలు చెప్పుకుంటున్నాయి.పైగా ఇలా పూర్తిస్థాయిలో బూతు మీడియాలుగా మారి పార్టీ పత్రికలుగా ఉండి పైగా తమదే అగ్రశ్రేణి అంటూ ప్రభుత్వాల నుంచి కోట్లాది రూపాయలను ప్రకటనల రూపంలో కొల్లగొడుతున్న దగుల్బాజీ మీడియాల రాక్షసత్వం ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంత్కెనా ఉన్నది. ఓ పక్క పూర్తిగా పార్టీ మీడియాలుగా ఉంటూ పార్టీ చొక్కాలు కప్పుకున్న కార్యకర్తల్లా వార్తలు చదువుతూ ..డిబేట్లు చేస్తూ అక్రమ పద్ధతుల్లో కోట్లాది రూపాయలు సంపాదించి చివరికి అక్రిడేషన్లు అనే బూచిని చూపెట్టి ప్రభుత్వాలు పేద జర్నలిస్టులకు ఇచ్చే ఇండ్ల జాగలను కూడా కొట్టేసిన కేటుగాళ్ళగురించి ఇకన్కెనా పాత్రికేయ లోకం గుర్తించకపోతే యావత్ పాత్రికేయ మనుగడకే ప్రమాదం . కొందరు దగుల్బాజీ మీడియాల గుట్టు తెలిసి కూడా ప్రభుత్వాలు మీడియా వ్యవస్థలో కనీస మార్పులు తీసుకరావడానికి ప్రయత్నించకుండా ఇలాంటి చీకటి మాఫియాల మీడియాలకు వంగి వంగి సాగిలపడటం దురదృష్టకరం.ఇలాంటి చర్యలతో నిఖార్సయిన పాత్రికేయులు నేడు నడిరోడ్డున ఉన్నారు.కనీసం కుటుంబాలను పోషించుకోలేని దుస్థితిలో ఉండటం పాలకులు తలదించుకోవాలి. కనీసం పేదల కోటాలోన్కెనా సామాన్య,మధ్యతరగతి,పేద జర్నలిస్టులకు ఇండ్ల జాగలు ఇవ్వమంటే చీమకుట్టినట్లైనా చలనం లేని ఈ పాలకులను ఏం అనాలి?...ఏ కలంతో కడిగేయాలి.అందుకే తెలంగాణలో లక్షలాది మంది నిరుద్యోగులు చేస్తున్న ధర్నాలు,ముట్టడులకు కనీసం ప్రాధాన్యం ఇవ్వకుండా ఏపీలో ఓ మహిళా ఉద్యోగి గర్భానికి కారకులెవరు? అనే అంశం మీద రోజుల తరబడి చర్చ పెట్టడంపై ఓ ఉద్యమకారుడు ఓ వీడియోలో చెప్పిన మాటలు వాస్తవ పరిస్థితికి అద్దంపడుతున్నాయి.' ఉద్యోగాలు లేక లక్షలాది మంది నిరుద్యోగులు రోడ్డున పడి పోరుబాట పడితే ఈ సమస్య మీకు కళ్లకు కనబడలేదా? తెలంగాణలో స్టూడియోలు నిర్మించుకుని ఉంటూ ఏపీలో ఓ మహిళ ఉద్యోగి గర్భానికి కారకులెవరు? అనే ఇంటి విషయాన్నే రోజుల తరబడి చూపెడుతున్నారే..అసలు మీకు సిగ్గుందా? తూ..మీ బతుకులు..అంటూ రాయలేని భాషలో సదరు ఉద్యమ కారులు ఆ వీడియోలో ఆవేదన చెందడం నిజంగా ఆలోచించదగ్గ విషయమే.అదేవిధంగా మరో మహిళ విషయంలో ఓ ఛానెల్లో ఓ సీనియర్ జర్నలిస్టు ఏవో పిచ్చి మాటలు మాట్లాడితే సదరు టీవీ యాక్టర్ ప్రతిస్పందనగా పర్సనల్ విషయాలు తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడితే చెప్పుతో కొడతా అని వీడియో చేసి వార్నింగ్ ఇవ్వడం చూస్తే కొన్ని మీడియాల పెడమార్గాలను అర్థం చేసుకోవచ్చు. న్యూస్ , సంచలనాలు,డబ్బుల కోసం అన్కెతిక తోవలను వెతుకుతూ పవిత్ర పాత్రికేయ వృత్తిని సర్వనాశనం చేస్తున్న కొన్ని మీడియాలు,కొందరు జర్నలిస్టుల సిగ్గులేని న్కెజాన్ని కలంతో కడిగేయాల్సిందే..జనం తెలుసుకునేదాకా పోరాడాల్సిందే.

# సమస్యల పరిష్కారానికి కృషి

బ్రహ్మంగారి మఠం, జులై 17(తరణం విలేఖరి) : మండలంలోని గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద నిరంతరం మురికి నీరు రోడ్డు పైకి చేరి అటు ఇటు తిరిగే గ్రామ ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని టీడీపీ నాయకులు యల్లటూరు సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, సిపిఎం నాయకులు గండి సునీల్ కుమార్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్ మాట్లాడుతూ ఏండ్ల తరబడి మురికి నీరు రోడ్డుపైకి వస్తుందని గవర్నమెంట్ హాస్పిటల్ కు అనారోగ్యంతో హాస్పిటల్ కు వచ్చేవారు కూడా ఆ మురికి నీరును దాటుకొని రావాల్సిన పరిస్థితి వస్తుందని గత ప్రభుత్వ అధికారుల దృష్టికి ఆ గ్రామ ప్రజలు తీసుకువచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని మఠం చుట్టుపక్కల గ్రామాలలో అనేక సమస్యలను కూడా పట్టించుకోలేదని వారు అన్నారు. కొద్ది రోజుల్లో కాలువల్లో ఉండే మురికి నీరుని తొలగిస్తామని రోడ్డుపైకి వచ్చేటువంటి



నీరుని కూడా తొలగిస్తామని అలాగే మండలంలో పలు సమస్యల పైన ఆరా తీసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామ ప్రజలకు టీడీపీ నాయకులు యల్లటూరు సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్ లు మాటిచ్చారు.

18.07_Thur-Tharanam 1-8.qxd 7/17/2024 7:20 PM Page 7



# సమిష్టి కృషితో హత్యరాల ఆలయ అభివృద్ధి

### పరమ శివునికి ప్రత్యేక పూజలు

### నిర్వహించిన పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి



రాజంపేట. జూలై. 17 (తరణం ప్రతినిధి) ఉమ్మడి కడప జిల్లాలో ఉన్నటువంటి దేవాలయాల్లో ప్రముఖ శైవ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన అత్యరాల శైవ క్షేత్రాన్ని బుధవారం రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనం,ఆలయ విశిష్టత వారికి వివరిస్తూ అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అంతకుముందు స్వామివారి దర్శనార్థం విచ్చేసిన చమర్తి జగన్ మోహన్ రాజుకు ఆలయ మాజీ చైర్మన్ పూల నరసింహులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.హత్యరాల దేవస్థానం ఆలయ మాజీ చైర్మన్ పూల నర్సింహులు ఆధ్వర్యంలో చమర్తి జగన్మోహన్ రాజును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్లు పూల నరసింహులు, శంకర్ రాజు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్ సతీష్ కుమార్ రాజు,సీనియర్ నాయకులు జీ.వి సుబ్బరాజు, శేషారెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్,తెలుగు యువత పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,ఆలయ మాజీ డైరెక్టర్లు కడప రాంప్రసాద్,తాళ్లపాక సుబ్బ రాయుడు,యువ నాయకులు పూల బాలాజీ,చిన్న బాబు, తదితరులు పాల్గొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి: పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలని పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు కార్యకర్తలకు సూచించారు. బుధవారం రాజంపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నందు రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం ప్రాంతానికి చెందిన గ్రామ మాజీ ఉప సర్పంచ్ భోగా శంకరయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజును కలిశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులకు కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉ ంటానని,భరోసానిస్తూ తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వారికి బాసటగా నిలవాలని తనని కలిసిన నాయకులకు ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో కొత్త మాధవరం ఉపసర్పంచ్ భోగ శంకరయ్య, వార్డు మెంబర్ సోమనారాయణ, గుంటా ప్రసాద్,ఆలూరు నందకిషోర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సద్గురు యోగి నారాయణ సన్నిధిలో శ్రీకాంత్ స్టూడియో అధినేత



రాజంపేట. జూలై 17 (తరణం ప్రతినిధి) కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా కర్ణాటక, ఆంధ్ర ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న కాలజ్ఞాన భవిష్యవాణి సద్గురు యోగి నారాయణ స్వామివారిని బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా గో సంరక్షణ సేవాసమితి అధ్యక్షులు, శ్రీకాంత్ స్టూడియో అధినేత వర్థిబోయిన శ్రీధర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర కర్ణాటక రాష్ట్రంలో ఉన్నటువంటి చిక్ బల్లాపూర్ కయ్యవరంలో వెలిసిన సద్గురు యోగి నారాయణ సన్నిధిలో గత నాలుగు రోజులుగా భవిష్యవాణి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో పుణ్యకార్యం అన్నారు. మానసిక ప్రశాంతతకు ఆలయాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. సద్గురు యోగి నారాయణస్వామిని దర్శించుకునేందుకు రెండు రాష్ట్రాల నుండి భక్తుడు పెద్ద సంఖ్యలో రావడం జరుగుతోందన్నారు.

# వేతనాలు చెల్లించాలి -

### యుటిఎఫ్ వినతి



కడప జూలై 17 (తరణం విలేకరి)సమగ్ర శిక్ష పథకంలో పనిచేస్తున్న జిల్లాలోని ఉద్యోగులందరికీ గత రెండు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు.మంగళవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో పరిపాలనాధికారి మునీర్ ఖాన్ కు యుటియఫ్ కడప జిల్లా శాఖ పక్షాన వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ జిల్లాలోని మండల విద్యా వనరుల కేంద్రాలలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మే మరియు జూన్ నెలలకు సంబంధించిన రెండు నెలల వేతనాలు ప్రభుత్వం చెల్లించలేదని దీనివల్ల చిరు ఉద్యోగులైన వీరు అనేక ఆర్థిక సమస్యలతో విలవిలలాడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రాష్ట్ర సమగ్ర శిక్ష పథక సంచాలకులకు యుటియఫ్ చేసిన ప్రాతినిధ్యాల మేరకు బడ్జెట్ ను విడుదల చేయడం జరిగిందని దానికి అనుగుణంగా జిల్లా సమగ్ర శిక్ష అదనపు పథక సంచాలకులు ఉద్యోగులకు జీతాలను వెంటనే ఖాతాల్లో జమ చేయుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు సివి రమణ, ఏజాస్ అహ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ నాయకులు సురేష్ కుమార్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలకు పాదయాత్రతో బయలుదేరిన భక్తులు.



కమలాపురం, జులై 17(తరణం విలేఖరి)కమలాపురం మండల పరిధిలోని పెద్ద చెప్పలి గ్రామం నుండి తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పాదయాత్రతో బుధవారం బయలుదేరారు.దాతల సహకారంతో శీలం ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 250 మంది భక్తులు తిరుమలకు బయలుదేరారు ముందుగా పెద్ద చెప్పలి గ్రామంలో వెలిసిన ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకుని పాదయాత్రను ప్రారంభించారు. గత 8 సంవత్సరాలుగా పాదయాత్రను కొనసాగిస్తున్నామని,ఈ ఏడాది 9వ సారీ తిరుమలకు బయలుదేరినట్లు భక్తులు తెలిపారు. ఈ పాదయాత్ర కుక్కలు దొడ్డి నుండి అన్నమయ్య కాలిబాటన తిరుమలకు చేరుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు

# రామాపురం పుణ్యక్షేత్రంలో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు



కమలాపురం, జులై 17(తరణం విలేఖరి)మంగళవారముతొలి ఏకాదశి సందర్భగా కమలాపురం మండలం లోని శ్రీ రామాపు రం మహా పుణ్యక్షేత్రం లోని శ్రీమహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి,శ్రీవల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వెలసిన ఆలయంలో భక్తులు ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకున్నారు . శ్రీ మహవిష్ణువు ఈ భువిలో మొక్షావతారం గా,వెలిసిన ఏకైక ఆలయం ఇదే కావడం విశేషం.హరిహరాదులు శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణస్వామి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి నిత్య కళ్యాణం నిర్వహించ డం ఈ ఆలయంలో ప్రధాన విశేషం. తొలి ఏకాదశి పర్వదినం నాడు భువిలో ఉత్తర ద్వారం ఈ ఆలయంలో మాత్రమే తెరుస్తారు నిత్య కల్యాణాలతో నిత్య మంగళ వాయిద్య సేవతో భూలోక వైకుంఠంగా విరాజిల్లుతున్న ఈ ఆలయంలో ప్రతి మాసంలో ఉత్తర ద్వార దర్శనం ఎర్పాటు చేస్తుంటారు.నేడు తొలి ఏకాదశి పండుగ కావడంతో ఈ ఆలయంలో విశేష పూజలు నిర్వహించా రు.ఆలయ ప్రధాన సేవకులు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఆద్వర్యంలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు జగదీష్ శర్మ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు హెూమాలు చేశారు. గరుడ వాహనం సేవ శ్రీ మహాలక్ష్మి సమేత మోక్షనారాయణ స్వామి వారిని ఆలయ మాడ వీధులలో గరుడ వాహనంపై సాయంత్రం ఊరేగిస్తా రు .ఉత్తర ద్వార దర్శనం ఉ దయం నుంచి సాయంత్రం వరకు ఉత్తర ద్వార దర్శనం ఎర్పాటు చేశారు. ఈ సందర్భముగా ఆలయ అర్చకులు మాట్లాడుతూఈ ఆలయంలో ఉత్తర ద్వారం నుంచి స్వామీ వారిని దర్శిస్తే సకల శుభాలు కలుగుతాయన్నారు.

# మొహరం వేడుకల్లో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి



రాజంపేట. జూలై. 17 (తరణం ప్రతినిధి )రాజంపేట పట్టణంలోని నాగుల మాను వీధిలో, నందలూరు లో నిర్వహిస్తున్న మొహరం వేడుకలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డీ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.స్థానిక పీర్ల చావిడి కమిటీ ఆహ్వానం మేరకు ఆయన బుధవారం రాత్రి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశానని ఈ సందర్భంగా మేడా విజయ శేఖర్ రెడ్డి తెలిపారు. మొహరం వేడుకలకు హాజరైన మేడ విజయ శేఖర్ రెడ్డికి పీర్ల చావడి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు చీనేపల్లి హరీష్ రాయల్ ,రాము యాదవ్ ,సాతు పల్లి వెంకటేష్ ,నూనె వారి పల్లి చందా సుబ్రహ్మణ్యం ,రామచంద్ర, మహేష్ తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్సార్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన. వి. హర్షవర్ధన్ రాజు

### జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ విభాగాలను పరిశీలించిన ఎస్.పి



కడప జులై 17 (తరణం క్రైమ్ రిపోర్టర్) జిల్లా ఎస్.పి హర్షవర్దన్ రాజు ఐ.పి.ఎస్ బాధ్యతలు చేపట్టిన అనంతరంజిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి ఒక్కో విభాగం పనితీరు అడిగి తెలుసుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ పరిపాలన విభాగం, ఆర్మరీ వర్క్ షాప్, కమ్యూనికేషన్స్ విభాగం, కోర్ట్ మానిటరింగ్ సెల్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయం ను సందర్శించి పరిశీలించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) లోసారి సుధాకర్ , స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్.పి జి.వెంకటరాముడు , ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఏ.ఆర్ డి.ఎస్.పి మురళీధర్, ఏ.ఓ జ్యోతి తదితరులు ఉన్నారు.

18.07_Thur-Tharanam 1-8.qxd 7/17/2024 7:20 PM Page 8



# అర్ధ రాత్రి రక్తకణాలు దానం

### -ఖున్ కా రిష్తా ఛైర్మెన్ యం.తారిఖ్ అలి ఆధ్వర్యంలో

కడప జూలై 17 (తరణం బ్యూరో)కడప నగర ప్రముఖ డాక్టర్ శ్వేత ఆసుపత్రి లో ప్రసవం కోసం మెరుగైన చికిత్స నిమిత్తం డాక్టర్లు రక్తం అత్యవసరమనీ సూచించారు,మంగళవారం అర్థరాత్రి ఈ విషయం ఖున్ కా రీష్టా ఛైర్మెన్ యం.తారిఖ్ అలికి సమాచారం అందించగా తాను సానుకూలంగా స్పందించి కడపలోని బృహదా రక్త నిధి వద్దకు స్వచ్ఛందంగా వచ్చి ఏ పాజిటివ్ రక్తకణాలుదానం చేసి సేవ ఉ దారతని చాటుకున్నారు.అత్యవసర సమయాల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన శాస్వత రక్తదాత దస్తగిరి ఏ పాజిటివ్,ఖున్ కా రిష్త సంస్థకు కళావతి కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.మంగళవారం అర్థరాత్రి 2 గంటలకు సైతం రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన రక్తదాత దస్తగిరి ఆపద్బాంధవులుగా నిలిచినందుకు ఖూన్ కా రిష్త ఛైర్మెన్ యం.తారిఖ్ అలీ అభినందనలు తెలిపారు.ఖూన్ కా రీష్త చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ తారిఖ్ అలీ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాల్లో 19,388 రక్తదానాలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు,అత్యవసర సమయాల్లో రక్తదానం చేసిన ఈ రక్తదాతలు ప్రతి



ఒక్కరిలో స్ఫూర్తిని నింపాలని కోరుకుంటున్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బృహద బ్లడ్ బ్యాంక్ టెక్నీషయన్ శ్యామ్,సభ్యులు బాలాజీ,పేషంట్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వన్ కే వాక్ / ర్యాలీ

కడప, జూలై 17 (తరణం ప్రతినిధి ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ , అమరావతి వారి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి - జి.శ్రీదేవి, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ సెక్రటరీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి- కె ప్రత్యూష కుమారి, లు కడప నగరం ఐటిఐ సర్కిల్ నుండి బిల్టప్ సర్కిల్ వరకు "వన్ కే వాక్ / ర్యాలీ" కార్యక్రమము "హెల్మెట్ ధారణ మొదలగు అంశాలపై" నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసు అధికారులు, విద్యార్థులు, పారా లీగల్ వాలంటరీలు, ప్యానల్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ఎన్జీవోలు, ప్రజలు పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమమునకు మీడియా మిత్రులందరూ కూడా 2024 జూలై 18వ తేదీ ఉదయం 8:45 గంటలకు ఐటిఐ సర్కిల్ దగ్గరకి విచ్చేయవలసిందిగా కోరుచున్నాము.

# రహదారి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేసి అభివృద్ధికి బాటలు వేయాలి.

### -కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి వినతి.
### -రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.

మదనపల్లి, జూలై 17 ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా రహదారి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేసి జిల్లా అభివృద్ధికి చక్కటి బాటలు వేయాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం మదనపల్లికి వచ్చిన కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మదనపల్లిలో ఘన స్వాగతం పలికి వినతి పత్రాన్ని కేంద్ర మంత్రికి సమర్పించారు. రాజంపేట - రాయచోటి , రాయచోటి - కదిరి రహదారి రాష్ట్ర రహదారి నుండి జాతీయ రహదారి వరకు 135 కి.మీ. అప్ గ్రేడేషన్ ఆంధ్రప్రదేశ్ లో రాజంపేట - రాయచోటి - కదిరి రహదారి చాల ముఖ్యమైన స్టేట్ హైవే అని ఈ రహదారి మూడు జాతీయ రహదారులతో అనుసంధానం అవుతుందని అన్నారు .రాజంపేట వద్ద ఎన్ హెచ్-716 (రేణిగుంట - కడప రోడ్డు) రాయచోటి వద్ద ఎన్ హెచ్ -40(కర్నూలు - చిత్తూరు - రాణిపేట రోడ్) కదిరి వద్ద ఎన్ హెచ్ -42 (ఉరవకొండ - అనంతపురం - కదిరి - మదనపల్లి - కృష్ణగిరి రోడ్డు)ఎన్ హెచ్ - 40 కి సంబంధించి కడప - రాయచోటి రోడ్ నుండి



2 లైన్లు చదును చేయ బడిన వైపు నుండి 4 లైన్ల వరకు విస్తరించడం చేయవలసి ఉ ంది అని అన్నారు.సిఆర్ఎఫ్ పథకం కింద 72.180 కిలోమీటర్ల 6 రోడ్ల విస్తరణ అంచనా వ్యయం రూ.109.70 కోట్లు తో అన్నమయ్య జిల్లాలో మౌలిక రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ని రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్



అన్నమయ్య జూలై 17 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాయచోటి పోలీస్ ప్రధాన కార్యాలయంలో వేద పండితుల ఆశీర్వచనాలు అనంతరం అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీ గా విద్య సాగర్ నాయుడు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రజలకు అందుబాటులోకి ఉండి సమస్య ల పరిష్ కారానికి కృషి చేస్తానన్నారు. 2016 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన తాను గతం లో చిత్తూర్, తిరుపతి జిల్లా ల ఎస్ ఈ బి జాయింట్ డైరెక్టర్గా గా పని చేసి బదిలీలల్లో భాగంగా తనను రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లా ఎస్పీ గా నియమించిందన్నారు. అన్నమయ్య జిల్లాలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. లాండ్ ఆర్డర్ ని పటిష్టంగా అమలు చేస్తానని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్, ఎర్రచందనం అక్రమ రవాణా తదితర అంశాల పైన ప్రత్యేక నిగా పెట్టి చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ నీ పలువురు పోలీసు ఉన్నతాధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల కోసమే ఉచిత ఇసుక

### - ప్రజల అవసరాల మేరకు ఇసుక అందుబాటులో ఉంది.
### - చట్టబద్ధమైన పన్నులు , లెవీలతో పాటు కార్యకలాపాల ఖర్చు మాత్రమే వినియోగదారుల నుండి వసూలు
### - రీచ్ ప్రాంత రహదారులు, ర్యాంపుల అభివృద్ధికి మాత్రమే వినియోగం
### - అక్రమ ఇసుక రవాణా జరుగుతే కఠిన చర్యలు
### - ఇసుక కంప్లైంట్ టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-6025
### - డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్

ఏలూరు, జులై 17 (తరణం ప్రతినిధి)ప్రజల కోసమే ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేస్తుందని దళారీ వ్యవస్థ లేకుండా ప్రజలు నేరుగా ఇసుక డిపో నుంచి ఉచితంగా ఇసుకను కొనుగోలు చేయవచ్చని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి , జిల్లా స్థాయి సాండ్ కమిటీ సభ్యులు తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. ప్రజాప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు మేరకు జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఉంగుటూరు మండలం, చేబ్రోలు ఇసుక డిపోని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ జిల్లాలోని వివిధ ఇసుక స్టాక్ పాయింట్లలో నిల్వలు, ఉచిత విధానం అమలుపై మాట్లాడారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో జిల్లాలో ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తుందని అన్నారు. ప్రజలు నేరుగా ఇసుక డిపోలకు వచ్చి రోజుకు 20 టన్నుల ఇసుకను ఆధార్ కార్డు చూపించి ఉచితంగా ఇసుకను పొందవచ్చని అన్నారు. ప్రభుత్వ విధానం ద్వారా ఇసుక అమ్మకాలలో జరుగుతున్న అక్రమాలు, దళారీ వ్యవస్థ కనుమరుగు అయ్యాయని అన్నారు. జిల్లాలోని ఉ ంగుటూరు మండలం చేబ్రోలు, కుక్కునూరు మండలం వింజరం , ఇబ్రహీంపేట స్టాక్



పాయింట్లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. చట్టబద్ధమైన పన్నులు , లెవీలతో పాటు కార్యకలాపాల ఖర్చు మాత్రమే వినియోగదారుల నుండి వసూలు చేయబడుతుందన్నారు. చేబ్రోలు (ఉంగుటూరు మండలం) స్టాక్ పాయింట్ వద్ద టన్నుకు 538 రూపాయలు, వింజరం (కుక్కునూరు మండలం) స్టాక్ పాయింట్ వద్ద టన్నుకు 362 రూపాయలు ,ఇబ్రహీంపేట (కుక్కునూరు మండలం) స్టాక్ పాయింట్ వద్ద 210 రూపాయలు చొప్పున ఛార్జీలుగా జిల్లా స్థాయి సాండ్ కమిటీ (డి.ఎల్.యస్.సి) నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ మొత్తాన్ని రీచ్ ప్రాంత రహదారులు, ర్యాంపులు తదితరాల అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తెచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని మైన్స్ అండ్ జియాలజీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, రవాణా, పోలీస్ తదితర శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ వెట్రిసెల్వి ఏర్పాటు చేసారని ఇసుక అక్రమాలు జరుగుతే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్రమంగా ఇసుక రవాణా జరుగుతే 10 వేల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని ఇసుక అక్రమాలు నివారించడానికి, సహకారానికి టోల్ ఫ్రీ 1800-425-6025 నెంబర్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 75000 మెట్రిక్ టన్స్ ఇసుక ప్రజలకు అందుబాటులో ఉందని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు .

# మొహరం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్



పుల్లంపేట జూలై 17 (తరణం విలేఖరి) పుల్లంపేట మండలం టి.కమ్మపల్లి పంచాయతీలోని టి.బలిజపల్లి, గ్రామస్తులు మోడెం ఈశ్వరయ్య, కృష్ణం పల్లి గ్రామస్తులు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మొహరం వేడుకల్లో పాల్గొన్నారు . మొహరం సంబరాలు గురించి తెలుసుకుని, సంతోషిస్తూ గ్రామ ప్రజలు ఏదైనా సమస్యలు ఉంటే మా దృష్టికి రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపనంద రెడ్డి కి, తెలియజేయాలని కోరారు . ఈ కార్యక్రమంలోమండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, మోడెం ఈశ్వరయ్య, పోలు ప్రేమ కుమార్, నర్సాపురం శివాజీ జనసేన నాయకులు పసుపులేటి వెంకటరమణ,కొండేటి చంగయ్య, కుప్పాల మల్లికార్జున, కంబాల సురేష్, చంద్రమోహన్, యనమల సుబ్బయ్య , తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, జనసేన, బిజెపి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.